Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 249 29 మంగళవారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



## ఎన్నార్‌తో సరితూగడం ఎవరికైన కష్టమే

02

### అక్కినేని అవార్డు ప్రదానోత్సవంలో అమితాబ్

**హైదరాబాద్,అక్టోబర్ 28(తెలంగాణ సమాజం):**

భారతీయ సినిమాకు సేవల విషయంలో ఏఎన్నార్‌తో సరితూగడం ఎవరికైనా కష్టమే అని అమితాబ్ బచ్చన్ అన్నారు. అన్నపూర్ణ స్టూడియోలో సోమవారం నిర్వహించిన 'ఏఎన్నార్ జాతీయ అవార్డు' వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

# 11 నెలల పాలనలో అన్నీ మోసలే

- రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్మింది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు



**హైదరాబాద్,అక్టోబర్28(తెలంగాణ సమాజం):**

రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 02

## పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్28(తెలంగాణ సమాజం):**




రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు.

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కెటిఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

**హైదరాబాద్,అక్టోబర్28(తెలంగాణ సమాజం):**

జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.



మిగతా 2 లో



మిగతా 2 లో

## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

- వారి వివరాలు వెంటనే ప్రకటించండి
- తప్పు చేసినా ఇంకా బుకాయింపా
- కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

**హైదరాబాద్,అక్టోబర్28 (తెలంగాణ సమాజం):**


మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

- స్పెయిన్ ప్రధానితో రోడ్ షో లక్ష్మీ
- విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్, అక్టోబర్ 28 (తెలంగాణ సమాజం) :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది.




## రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

- బామ్మర్ది తప్పు చేస్తే వెనకేసుకు వస్తారా జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారంపై కెటిఆర్ సమాధానం ఇవ్వాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్28 (తెలంగాణ సమాజం):**

రాజ్ పాకాల పామ్ హౌస్‌లో డ్రగ్స్ వాడినట్లు పెద్ద అభియోగం ఉందని.. కేటీఆర్ దానికి సమాధానం చెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బామ్మర్ది తప్పు చేస్తే పోలీసులకు సహకరించకుండా కెటిఆర్ ఎదురుదాడి చేస్తున్నాడని మండిపడ్డారు.



## 11 నెలల పాలనలో

మొదటి పేజీ తరువాయి

# అన్నీ మోసలే

2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# ఎన్నార్‌తో సరితూగడం ఎవరికైన కష్టమే

2024గానూ చిరంజీవి కి ఆయన పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం అక్కినేని కుటుంబం, చిరంజీవిని కొనియాడారు.'తెలుగు సినిమానే కాకుండా మొత్తం సినీ ఇండస్ట్రీలో ఏఎన్నార్ సత్తా చాటారు. తన నటనతో ఎంతోమందికి వినోదం పంచారు. ఏఎన్నార్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. నా కుమారులు.. నా కుమారులైనంత మాత్రాన నా వారసులు కాలేరు. ఎవరైతే నా వారసులవుతారో.. వారే నా కుమారులవుతారు అంటూ తన తండ్రి హరివంశ్‌రాయ్ బచ్చన్ రాసిన ఓ కవితను ప్రస్తావిస్తూ.. ఏఎన్నార్ విషయంలో నాగార్జున, ఆయన కుటుంబం దీన్ని నిరూపించిందన్నారు. ఎప్పుడు ఫోన్ చేసినా, ఏం అడిగినా.. నా ప్రియమైన మిత్రులు చిరంజీవి అందుబాటులో ఉంటారు. స్నేహం, ప్రేమ, ఆతిథ్యం విషయంలో ఆయనకు ధన్యవాదాలు. ఈ రోజు మీరు పంపిన భోజనం హోట్‌లో ఉండేవారందరికీ సరిపోతుంది అని సరదాగా వ్యాఖ్యానించారు.చిరంజీవి, నాగార్జున, నాగ్ అశ్విన్ తదితరులు తమ సినిమాల్లో నన్ను భాగం చేశారు. తెలుగు చలన చిత్ర రంగంలో నేనూ సభ్యుడినే అని గర్వంగా చెప్పుకోగలను. ఇప్పటి నుంచి నన్నూ తెలుగు చలన చిత్ర పరిశ్రమలో భాగంగా పరిగణించండి. వచ్చే సినిమాలోనూ నాకు అవకాశం ఇవ్వడాన్ని మరవొద్దు. అవార్డు అందజేత విషయంలో నాకు ఈ గౌరవం కల్పించిన అక్కినేని నాగేశ్వరరావు ఫౌండేషన్, నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

# మంత్రి పదవి వదులుకుని జగన్ వెంట నడిచాను.

## ఆ పార్టీలో నాకు ఏం జరిగిందో ప్రజలకు తెలుసని బాలినేని వ్యాఖ్యానించారు.

# ప్రజాప్రతినిధుల కోర్టు వద్ద ఉద్రిక్త వాతావరణం

## ఇరువర్గగాల మధ్య ఘర్షణ

విజయవాడ,అక్టోబర్ 28(తెలంగాణ సమాజం):

నగరంలోని ప్రజాప్రతినిధుల కోర్టు వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ప్రసాదంపాడు సర్పంచ్ నరసయ్య వర్గీయుల మధ్య తోపులాట జరిగింది. 2019 ఎన్నికల సమయంలో వల్లభనేని వంశీ టీడీపీ తరపున గన్నవరం అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే ఎన్నికల రోజు వైసీపీ నేతలు రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారని అప్పటి టీడీపీ నేతలైన వల్లభనేని వంశీ, ప్రసాదంపాడు సర్పంచ్ నరసయ్య, పార్టీ శ్రేణులు రోడ్డుపై భైఠాయించి పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఎన్నికల వేళ నిరసనలకు దిగడంపై ఇద్దరి నేతలపైనా విజయవాడ పటమట పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి చెందగా.. వల్లభనేని వంశీ మాత్రం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణాల నేపథ్యంలో ఆయన వైసీపీకి మద్దతు తెలిపారు. దీంతో వంశీ వైసీపీలో ఉండగా నరసయ్య మాత్రం టీడీపీలోనే కొనసాగుతున్నారు. 2024 ఎన్నికలకు ముందు ఇదే కేసు విచారణకు ఇద్దరు నేతలూ తమ అనుచరులు, కార్యకర్తలతో కలిసి విజయవాడ కోర్టుకు వచ్చారు. ఆ సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పోలీసులు వారిని నిలువరించారు. సోమవారం కేసు విచారణకు వంశీ, నరసయ్య వారివారి అనుచరులతో కోర్టు వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొంది. మాటలతో వాగ్వాదానికి దిగారు. ఒకరిపై మరొకరి దాడి చేసుకునే ప్రయత్నం చేసుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న పోలీసులు కార్యకర్తలను చెదరకొట్టారు. కోర్టు ఆవరణ నుంచి వారిని బయటకు పంపివేశారు. దీంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## రాజ్ పాకాలకు రెండ్రోజుల

మొదటి పేజీ తరువాయి

# సమయం ఇవ్వండి

జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

మొదటి పేజీ తరువాయి

ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహాజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

# రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

మొదటి పేజీ తరువాయి

జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంపై సమాధానం చెప్పాలని అన్నారు. తాజాగా ఈ అంశంపై స్పందించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బామ్మర్ది తప్పుచేస్తే కేటీఆర్ వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయొద్దని.. బామ్మర్ది తప్పును వెనుకేసుకొస్తే కేటీఆర్ రాజకీయంగా సమాధి కాక తప్పదని అన్నారు. తప్పు చేయక పోతే హోస్ట్ రాజ్ పాకాల ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. జన్వాడ పామ్ హౌస్ లో స్టింగ్ ఆపరేషన్ జరగలేదని.. కేవలం పిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారని స్పష్టం చేశారు. రాజ్ పాకాల గతంలో జూబ్లీ హిల్స్ లో హై లైఫ్ పబ్ ను నడిపాడని..ఆ పబ్ లో రాజ్ పాకాల డ్రగ్స్ నడిపాడని అందరికీ తెలుసని అన్నారు. ఓనర్ రాజ్ పాకాల లేకుండా ఇంట్లో దావత్ చేస్తారా అని ప్రశ్నించారు. రాజ్ పాకాల క్లోజ్ ఫ్రెండ్ విజయ్ మద్దూరి డ్రగ్స్ తీసుకొని అడ్డంగా దొరికిపోయాడని అన్నారు. రాజ్ పాకాల పోలీసుల ఎదుట జరిగిన విషయం చెప్పకపోతే అందరూ డ్రగ్స్ వాడినట్లు ప్రజలు భావిస్తారని అన్నారు. రాజ్ పాకాల 111 జీవోలో ఇల్లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు లిక్కర్ కు పర్మిషన్ తీసుకోవాలాని తెలియదా అని ప్రశ్నించారు. గృహ ప్రవేశం చేసి దావతలు చేసుకోవడం తెలంగాణలో కొత్తేమికాదని.. తెలంగాణలో రూల్ ఆఫ్ లా వచ్చింది కాబట్టి ఇప్పుడు ఇవన్నీ బయట పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ మద్యం,డ్రగ్స్ ఏరులై పారిందని అన్నారు. 16 విదేశీ మద్యం బాటిళ్లతో రాజ్ పాకాల అడ్డంగా దొరికి పోయారని.. 6.5 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పరిమిషన్ తీసుకోవాలని కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ కు సెర్చ్ చేయడానికి వారెంట్ అవసరం లేదని చట్టం చెప్తుందని.. అది తెలియక కేటీఆర్ నవ్వుల పాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జడ్జిలతో జరిగే విచారణలో కాళేశ్వరం స్కామ్,ఫోన్ ట్యాపింగ్,భూదాన్ స్కామ్ లు బయటకు వస్తాయని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయని గుర్తించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు ప్రతిపక్ష నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీ ప్రభుత్వం గతంలో చేసినట్లుగా ఫామ్‌హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ చేయలేదు. జూబ్లీహిల్స్ హై లైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చేప్పే సన్‌బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో జరిగిన పార్టీకి సంబధించి రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలి. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు.. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అన్నారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను

మొదటి పేజీ తరువాయి

# ప్రారంభించిన ప్రధాని మోదీ

తయారీ నుంచి అమరిక వరకు సమస్థ వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!!÷ాజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

## అశింతి సృష్టించేందుకు కొందరు యత్న్: సిపి

హైదరాబాద్,అక్టోబర్28 (తెలంగాణ సమాజం):

హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# జడ్చర్ల కి అదనపు పోలీస్ సిబ్బందిని ఇవ్వండి

## డీజీపీని కలిసి కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి !!

**మహబూబ్ నగర్ (జడ్చర్ల), (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 28**

జడ్చర్ల పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలు, లావాదేవీలను దృష్టి లో ఉంచుకొని అదనపు పోలీస్ సిబ్బందిని మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ను కలిసి కోరారు.జడ్చర్ల పట్టణంలో ప్రస్తుతం స్థానిక స్థానికేతరుల జనాభా 1.25 లక్షల దాకా ఉండగా ప్రతిరోజూ 30 వేల మంది పట్టణానికి రాక పోకలు సాగిస్తున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలం జనాభా కూడా లక్ష దాటిందన్నారు. జడ్చర్ల 44 వ నంబర్ జాతీయ రహదారి, 167 వ నంబర్ జాతీయ రహదారుల కూడలి గా ఉందని గుర్తు చేశారు. అలాగే రైల్వే ద్వారా పెద్ద సంఖ్యలో ఎగుమతి, దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే జడ్చర్ల లో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్ పై పని భారం పెరుగుతోందని, దీనివల్ల సమస్యలు పరిష్కరించడం లో ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, వాహనాల రాకపోకలను నియంత్రించడానికి, ప్రజలకు మరింత మెరుగైన రక్షణ కల్పించడానికి అదనపు పోలీస్ సిబ్బంది కావాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. కాగా ఈ విషయం గురించి సానుకూలంగా స్పందించిన డీజీపీ జితేందర్ ఈ విషయం గా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.



# ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇవ్వాలని కలెక్టర్కు వినతి పత్రం !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 28**

సోమవారం రోజు తెలంగాణ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ సిఐటియు అనుబంధ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కి ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ,పేస్కేలు ఇవ్వాలని, కనీస వేతనాల ప్రకారం 26000 జీతం అమలు పరచాలని, సర్క్యులర్ నెంబర్ 47 79 ని వెంటనే ఉపసంహరించాలని, లిస్టు మూడు లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కోరుతూ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆ వరణ లో మీటింగ్ జరిపారు .దానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 7వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లు 2006 నుండి పనిచేస్తున్నారని .18 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డులు కలిగిన ప్రతి పేదవారికి ఉపాధి హామీ పనులు అమలు చేయిస్తున్నారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, ప్రభుత్వాలు మారిన వీరి బతుకులు మారలేదని వారు వాపోయారు, గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ లను నిర్లక్ష్యం చేసిందని, ఏ సమస్య పరిష్కారం చేయకుండా, పైగా 4 77 9 ద్వారా మాండేసులెక్కించి పర్సంటేజ్ ప్రకారం జీతాలు ఇచ్చే పరిస్థితి తెచ్చిందని, దీనివల్ల వేతనాలు తగ్గిపోయి 8700 నుంచి 11,500 మధ్య మాత్రమే వేతనాలు పొందుతున్నారని. 18 సంవత్సరాలు పనిచేసిన వీరికి 10,000 కూడా వేతనం ఇవ్వడం లేదని వారు బాధ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో జీతాలు పెంచుతామని ఉద్యోగ భద్ర కలిపిస్తామని, మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, 11 నెలలు గడుస్తున్నా వేతనాలు పెంచకపోవడం బాధాకరమైన విషయమని .తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో యూనియన్ ,జిల్లా అధ్యక్షులు అంజయ్య, చంద్రశేఖర్ గౌడ్ హుస్సేన్ అప్ప, వెంకట్ నాయక్ ,రాజ్ కుమార్ ,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు

**అడవిదేవులపల్లి అక్టోబర్ : 28 (తెలంగాణ సమాజం రిపోర్టర్)**

అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ మాట్లాడుతూ ప్రమాదమని తెలిసినప్పటికీ కిక్కిరిసిన ఆటోలలోని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. బ్రతుకుతెరువు కోసం ప్రతిరోజు నిత్యం పత్తి తీయడానికి,మిరప కోతలకు ఆటో వాళ్లను ఆశ్రయిస్తున్నారు. ప్రవేట్ వాహనదారులు నిబంధనలకు నీళ్లు వదిలి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వాహనాలు నడుపుతున్నారు. ఫలితంగా అనేక ప్రమాదాలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులతో మితిమీరిన వేగంతో వెళుతున్నారు. నిత్యం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కొక్క ఆటోలో 20 నుండి 30 మందిని ఎక్కించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కొన్ని వాహనాలకు చలానాలు విధించామని అన్నారు.



# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో)**


కొత్తగూడెం : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను,బిస్కెట్ ప్యాకెట్లను పంచారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారితో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



# పాత మగ్దూంపురం లో వైద్య శిబిరం దోమల మందు పిచికారి

**తెలంగాణ సమాజం ప్రతినిధి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాత మగ్దూంపురం గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వర పిడితులకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్ రామెల్, వైద్య సిబ్బంది దాయకుమారి, సురేందర్, సరియ, పుష్ప, ఆశా కార్యకర్తలు వసుమతి, శ్రీలత, గ్రామ పంచాయతీ సిబ్బంది సాంబయ్య, కుమార్, రాజు పాల్గొన్నారు.





# గురుకులాల విద్యా బోధనకు మహిళ ఉపాధ్యాయుల దరఖాస్తుల ఆహ్వానం దామరచర్ల గురుకుల కళాశాల ప్రిన్సిపల్

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతిదీ అక్టోబర్ 28.**

తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ నల్గొండ జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల దామరచర్ల యందు మహిళా ఉపాధ్యాయుల నియామకం కోసం ఒప్పంద ప్రాతిపదికన ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దామరచర్ల గురుకుల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రిన్సిపాల్ అందించిన వివరాల ప్రకారం అభ్యర్థులు సబ్జెక్టు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు పార్ట్ టైమ్ ఉద్యోగమునకు అర్హులై ఆసక్తి ఉన్న మాహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.కావున ఆసక్తి గల అభ్యర్థులు టిజిటి తెలంగాణ బాలికల గురుకుల కళాశాల దామరచర్ల నందు ధరఖాస్తు చేసుకొనుటకు గాను అర్హతల ధృవీకరణ పత్రముల జిరాక్స్ ప్రతుల తో తేది 30-10-2024 సాయంత్రం 4.గంటల వరకు దామరచర్ల బాలికల పాఠశాలలో సమర్పన్ సమర్పించవలసిందిగా కోరారు.అభ్యర్థుల అర్హతలు డిగ్రీ నందు 55% బి.ఈ.డి లో 50% మార్కులతో ఉత్తీర్ణత సాధించి టెట్ అర్హత కలిగి ఉన్న మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.ఆసక్తి ఉన్న మహిళ ఉపాధ్యాయులు ఈ క్రిందిప్రిన్సిపాల్ 9490957320 నెంబర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

# చీరబోయిన అజేందర్ గుండెపోటు తో మృతి

**తెలంగాణ సమాజం ప్రతినిధి**


చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చీరపోయిన అజేందర్ (35సం) సోమవారం గుండెపోటు వ్యాధితో మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతి చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి, కూలి పనీ, భార్య శ్రావణి టైలరింగ్ చేస్తూ నర్సంపేట పట్టణంలో కిరాయి ఉంటూ జీవనం కొనసాగించే వారిని తెలిపారు.మృతుడి కూతురు అంజలి(12 సం),కొడుకు వరుణ్(11 సం)లు ఏడుస్తున్న సంఘటన అటు కుటుంబీకులను, గ్రామస్తులను కంట తడి పెట్టిస్తుంది.రెక్కాడితే గాని డొక్కాడనీ పరిస్థితి ఆ కుటుంబానిది.ఉండడానికి ఇల్లు సైతం లేని పరిస్థితి నెలకొందని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన యువకులు కోరారు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.చెలకపెల్లి వీరస్వామి 9640117223.



# టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి సిపిఎస్ అధ్యాపకులు

**తెలంగాణ సమాజం ప్రతినిధి**


ఫిబ్రవరిలో నెల లో జరగనున్న వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాత పెన్షన్ సాధన ధ్యేయంగా ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల పరిష్కార లక్ష్యంగా, యూనియన్లకు అతీతంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి బరిలో ఉంటున్నారు.అర్హత గల ఉపాధ్యాయులు,అధ్యాపకులు మరియు ప్రొఫెసర్లు టీచర్ ఎమ్మెల్సీ లో మీ యొక్క ఓటును తప్పక నమోదు చేసుకోవాలని ,అలాగే ఓపిఎస్ ఉపాధ్యాయుల ఆశీర్వాదంతో సిపిఎస్ అధ్యాపకుల ని ఎమ్మెల్సీగా గెలిపించుకొని, పాత పెన్షన్ తో పాటు అన్ని సమస్యలు తీరే విధంగా ప్రొఫెసర్ గ కృషి చేస్తారన్నారు.సోషల్ సర్వీస్ లో ఎప్పుడు ముందుండే డాక్టర్ వెంకటస్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని టీచర్ ఎం మ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కొరకు మరియు సందేహాల నివృత్తికై 8341341108 నంబరును సంప్రదించగలరు అని తెలియచేస్తూ ఎన్రోల్మెంట్ లో భాగంగా ఈ రోజు జవహర్ నవోదయ స్కూల్, మమునూర్, వరంగల్ లో మరియు వివిధ స్కూల్ లో ప్రచారం చేయడం జరిగింది అని తెలియచేసారు.



# రాములు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన - ఎమ్మెల్యే మురళి నాయక్

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 28**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని బోల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అర్రెం రాములు మరణించడంతో వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలవేసే ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులుడాక్టర్ భూక్యా మురళి నాయక్ డి సి సి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిఅనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ,గూడూరు మండల అధ్యక్షులు అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మండల యూత్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అలాగే గ్రామ మాజీ సర్పంచ్ వార్డు మెంబర్లు ఎంపీటీసీ గ్రామ నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# పట్టా హక్కుల సాధనకై రైతులు సన్నద్ధం కావాలి

తెలంగాణ సమాజం ప్రతినిధి

ఈరోజు పాపయ్యపేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ శాక మహాసభ బిల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షత అధ్యక్షతన సమావేశం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి బాబు మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్ మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద భూక్య సమ్మయ్య నాయక్ ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈసంపల్లి బాబు మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటిపై పట్టాహక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు అట్లాగే ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా జరగలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అవలంబించడం లేదని వాటికి వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు జాతీయ అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టుచున్నదని తెలిపారు అట్టి వాటిని ఖండించాలి అని డిమాండ్ చేశారు అనంతరం గత మూడు సంవత్సరాల లో మహాసభలో కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ ప్రొఫైల్ గురించి తెలిపారు గ్రామంలో సర్వే నెంబర్ నుండి 133/127 గురించి తెలిపారు గ్రామంలో 132/2 లో గల భూములపై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్నా రా నీ సుద్దరేవుల కట్టు వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు సౌకర్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎస్సీ ఎస్టీ యానాదుల కి సెంటు వ్యవసాయ భూమి కూడా లేదని అట్టివారిని వ్యవసాయ కార్మికులు గా గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్ ను ఏకగ్రీవంగా మొగిలి జనార్దన్ రెడ్డి చీనూరి యాకయ్య చేనూరి యాకమ్మ పాల్గొని ఎన్నుకున్నారు






# బాణాసంచా అమ్మకాలకు లైసెన్సు తప్పనిసరి

## గూడూరు రాంలీల గ్రౌండ్ లో మాత్రమే

## అమ్మకాలు చేయాలి సిఐ - కె బాబురావు

తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 28

మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో లైసెన్సు కలిగిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయాలు చేయాలి అని గూడూరు సిఐ కె బాబురావు తెలిపారు బాణసంచా నిలువలు తయారీ విక్రయాలకు అనుమతులు తప్పనిసరి గా ప్రభుత్వ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలి తప్ప ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా బాణసంచా సామాగ్రి అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ కె బాబురావు అన్నారు గూడూరు కొత్తగూడ గంగారం మండలాల్లో అక్రమంగా బాణాసంచా తయారీ సరఫరా విక్రయా లు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జన సంచార స్థలాల్లో విక్రయించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. లైసెన్సు అనుమతులు పొందిన వారు రామ్ లిలా మైదానం అంగడి ప్రాంగణం లో బాణ సంచాలను విక్రయించాలని అని అన్నారు. షాపులు అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని గూడూరు సిఐ కె బాబురావు తెలిపారు.



# గత పది సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజాధనం ఖర్చు లెక్క తీస్తాం!!

**రాజ్యాంగం పొందుపరిచిన నియమాలకు అనుకూలంగా పాత్ర పోషిస్తాం**

**భవిష్యత్తు లో వెలికి తీసే సత్యాలను చూసి, బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారు.**

**గత పి ఎ సి చేసిన ఖర్చుల వివరాలను అధికారుల సమక్షంలో వివరణ తీసుకొంటాం**

మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 28

పి, ఎ, సి. చైర్మన్ అరికెపూడి గాంధీ గారి అధ్యక్షతన ఈరోజు నిర్వహించిన ప్రజాపద్దుల కమిటీ సమావేశాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే దురుద్దేశం తోనే పి ఎ సి సమావేశాన్ని బహిష్కరించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మండిపడ్డారు. పి ఎ సి సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారితో కలిసి సిఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకౌంటెంట్ జర్నల్ చాలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలిపారని, గత పది సంవత్సరాలుగా ఎన్నో అంశాలను పెండింగ్ లో ఉంచారని, గతంలో పి ఎ సి చైర్మన్ ను ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వకుండా, పి ఎ సి కి సంబంధించిన ఏ ముఖ్యమైన అంశాల మీద చర్చ జరగలేదని ఇప్పుడు మా దృష్టికి తెచ్చారని ఆయన చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, లక్షల కోట్ల రూపాయలు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఇతర ప్రాజెక్టుల మీద పెట్టిన ఖర్చు గురించి దృష్టి పెడుతుందని, అందులోని లోపాలను, దొంగతనాన్ని భవిష్యత్తులో పి ఎ సి సమావేశంలో ఎక్కడ నిజాలను వెలికి తీస్తుందో అని గమనించి, బిఆర్ఎస్ వారు భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పి ఎ సి సమావేశం సాధారణంగా నెలకు కనీసం ఒకటి రెండు మార్లు నిర్వహించాలని ఉన్నా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 3 నెలలకు 6 నెలలకోసారి సమావేశాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఖచ్చితంగా గత ప్రభుత్వం లో పి ఎ సి వ్యవహరించిన తీరును తెలుసుకుని, రాజ్యాంగం లో పొందుపరిచిన



నియమాలకు అనుకూలంగా చట్ట సభల్లో పి ఎ సి ఎలాంటి పాత్ర పోషించాలో ఆ పాత్ర మేము పోషిస్తామని ఆయన స్పష్టం చేశారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందించిన రిపోర్ట్ తీసుకుని దానిని కూలంకుషంగా చర్చించి, అధికారుల సమక్షంలో వివరణ తీసుకొంటామని, గత పి ఎ సి లో జరిగిన ఖర్చుల వివరాలు పారదర్శకంగా లేకున్నా అకౌంట్బిలిటీ లేకున్నా ఖర్చు చేయాల్సిన దానికంటే ఎక్కువ ఖర్చు చేయించిన సందర్భంలో ప్రజాధనం సద్వినియోగం జరిగిందా లేక దుర్వినియోగం జరిగిందా అని, ఖర్చులు సహేతుకమైన సందర్భంగా వినియోగించారా లేక ఏదైనా కుట్రపూరితమైన కారణాలు ఉన్నాయా అని కూలంకుషంగా చర్చించడం జరుగుతుందని ఆయన చెప్పారు. పి ఎ సి ప్రజలకు జవాబుదారీగా, అసెంబ్లీకి జవాబుదారీగా, రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి నియమ నిబంధనలు ప్రకారం లెక్కలు తేల్చి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పి ఎ సి పైన ఉందని అందుకే ప్రతి నెల రెండుసార్లు లేదా ఒకసారి అయినా సమావేశం నిర్వహించాలని చైర్మన్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

# మెడికల్.అసోసియేషన్(ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా

**ఎన్నికైనడాక్టర్.బొల్లికొండశ్రీనివాస రావు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావుని అభినందించినఖమ్మం జిల్లాప్రముఖులు**

ఖమ్మం తెలంగాణసమాజం బ్యూరో అక్టోబర్ 28.

ఖమ్మం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఖమ్మంకు చెందిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోటి సెంటర్ లోని ఐఎంఏ హాల్ లో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూసుమంచి మండలం చేగమ్మ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన తండ్రి బొల్లికొండ నాగయ్య ప్రభుత్వ ఉద్యోగి అయినందున వారు ఖమ్మంలో నివాసం ఉన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఆ తర్వాత పీజీ పూర్తి చేశారు.

ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు 1999లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టి. ఆర్థో స్పెషలిస్ట్ గా వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంఓగా నాలుగు సంవత్సరాలు విశేషమైన సేవలు అందించి ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర



వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించారు. 2000 సంవత్సరంలో జిల్లా ఐఎంఏలో సభ్యుడిగా చేరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత కాలంలో నాలుగు సంవత్సరాల పాటు ఐఎంఏ జిల్లా కార్యదర్శిగా పనిచేసే, ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా సమర్ధవంతంగా తన బాధ్యతలు నిర్వహించారు. తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు సేవలను గుర్తించిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఆదివారం జరిగిన ఆ కమిటీ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిగా పేద ప్రజలకు విశేషమైన సేవలు



అందిస్తూ సామాజికపరంగా తన సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ, ఐఎంఏ లో కీలక బాధ్యతలు నెరవేరుస్తూ ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యుడిగా చేరి పేద ప్రజలకు సామాజికపరంగా మరిన్ని సేవలు అందిస్తున్నారు. 2024లో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ బాధ్యతలు చేపట్టి ఇటీవల కాలంలో మున్నేరు వరద ముంపుకు గురైన ఖమ్మం ప్రజలను తమ అక్కున చేర్చుకున్నారు. ప్రాథమికంగా వారికి కావలసిన నిత్యావసర సరుకులను, దుస్తులను అందించి తన మానవీయతను చాటుకున్నారు. వైద్య పరంగా సామాజికపరంగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక రకాల సేవలు అందిస్తూ, విద్యాపరంగా రామకృష్ణ విద్యాలయం కమిటీ సభ్యుడిగా తన సేవలను అందిస్తున్నారు.పలువురి ప్రముఖుల అభినందనలుఎదిగి ఒదుగుతూ, ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కే ప్రసాద్ రావు, ఖమ్మం ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ గురునాథం, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ రెహనా బేగం ఖమ్మం కు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శ్రీనివాసరావును అభినందించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై ప్రభాకర్ రెడ్డి, ఎక్స్ లయన్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాఘవరెడ్డి, రీజినల్ జోనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ తదితరులు డాక్టర్ బొల్లికొండను అభినందించారు.

# జిల్లా కు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్ సిసిఏస్ 2024అధికారులు

**చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందించాలి.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 28.జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్లి**

ఖమ్మం, అక్టోబర్ - 28

అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లాలో విద్య, వైద్య పరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న భోజనం, అధికారుల పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల



బృందం, ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ఆర్డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 28.**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, డా. పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్. శ్యామ్ కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50 శాతం వైకల్యం ఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్ లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని, తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని.దానినిఅమ్ముకునేందుకుఎన్.ఓ.సి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7 రోజులలో రిపోర్ట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు.చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన వెగ్గళం సాహితీ తాను బీటెక్ పాస్ అయ్యానని, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్ అసిస్టెంట్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు.వైరా మండలానికి చెందిన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సభినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డిపిఎం చేయూతకు రాస్తు తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీలు కావడం నిజమేనా

**హైదరాబాద్ ( తెలంగాణ సమాజం ప్రతినిధి) అక్టోబర్ 28**



సీఎం రేవంత్ రెడ్డి గారు జన్వాడ ఫామ్ హౌస్ లో సోదాలు జరిగినప్పుడు మరి బిఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ప్రెసిడెంట్ దాన్ని నిరూపించుకుంటే సరిపాయే కొండా సురేఖ మహిళా మంత్రి గారి మీద కేసు వేసినట్టు ఈ విషయంలో కూడా లీగల్ గా పోవచ్చు కదా చెట్ట స్థానాలు ఉండనే ఉన్నాయి మరి ఆలోచించడం దేనికి పాలు నీళ్లు తేలిపోతాయి ప్రజలే ఆలోచించాలి అంతేగాని ప్రెస్ మీట్ లు పెట్టుకుంటే ఏం లాభం చట్టసభల్లో నిరూపించుకోవాలి తెలంగాణ వచ్చినప్పుడు ఇప్పటివరకు కాలేశ్వరం డిపిఆర్ ఏమైంది తెలంగాణ మీద అవినీతి పాలన అయిందని బి ఆర్ఎస్ పార్టీ మీద చాలామంది నాయకులు దూషించారు వారి ఎమ్మెల్యేలు కబ్జామ్ చేశారని ఇంకా వేరే విషయాలు అన్నియు ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణ రాజ్యం మొత్తం భ్రష్టు పట్టి పోయింది చాలామంది ఆరోపించారు విలేకరులతో సహా ఈ ఆరోపణలన్నీ దూషించిన పార్టీలు బిజెపి గాని కాంగ్రెస్ గాని ఏం చర్యలు తీసుకుంటున్నాయి పార్టీలకు లోపాయుక్త ఒప్పందాలు అయినట్టేనా ఇది ప్రజలే ఆలోచించాలి అభివృద్ధి లేకుండా పరిపాల లేకుండా తెలంగాణ పరిపాలన భ్రష్టు పట్టి పక్కదారి పట్టింది ఇది ప్రజల విజ్ఞతకే వదిలేయాలి ఇది ఎట్టకేలకు బహుజలకే అన్యాయం జరుగుతుంది మోసపోయేదంతా బహుజనులే అందుకే ఒక ప్రాంతీయ బహుజన పార్టీ రావాలి జై తెలంగాణ జైహింద్ ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అడ్వకేట్

# నూతనంగానానిఫైర్.వర్క్.షాప్.ప్రారంభం.ప్రజలకు అందుబాటుధరలకు అందించటమేమా ధ్యేయం

## వి వెంకటరాయపాలెం మెయిన్ రోడ్ లో ప్రారంభంచ్చ బడిన నాని ఫైర్ వర్క్ షాప్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరోఅక్టోబర్28.**

ఖమ్మంనియోజకవర్గంరఘునాధపాలెంమండలంలోనివి.వెంకటరాయపాలెం మెయిన్ రోడ్డులోనూతనంగా.దీపావళిసందర్భంగాఏర్పాటుచేసిన నాని ఫైర్ వర్క్ షాపుని వైభవంగా ప్రారంభించ్చా రు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సందర్శించి షాపు యజమానితో స్టాల్ ని పరిశీలించి ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు దీపావళి టపాసులను అందించేందుకు నాని ఫైర్ వర్క్ షాపు ని అందుబాటులోకి తెచ్చినందుకు యజమానిని అభినందించారు ఈ కార్యక్రమానికి హాజరై షాపుని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వళ్ళ దుర్గ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు ఎలగొండ స్వామిపాలెపువెంకటరమణకార్పొరేటర్. కమ్మర్తపు మురళి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని షాప్ ని ప్రారంభించారు





# ముదిగొండ మండలంలో సిఆర్ఆర్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు





**శంకుస్థాపనచేసినరాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**4కోట్ల74లక్షలతోయడవల్లి లక్ష్మీ నరసింహస్వామిదేవాలయంఅభివృద్ధి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 28**

ముదిగొండ మండలంయడవల్లిగ్రామంలో13కోట్లరూపాయల అభివృద్ధిపనులులిముదిగొండ మండలంలో సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి4 కోట్ల 74 లక్షల రూపాయలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు ముదిగొండ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.చిరుమర్రి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో చిరుమర్రి నుండి వెంకటాపూర్ వరకు చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణ పనులకు, ముదిగొండలో ఒక కోటి రూపాయలతో ఖమ్మం కోదాడ ఆర్.అండ్ బి. నుండి రాఘవపురం వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వెంకటాపురం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో వెంకటాపురం నుండి లక్ష్మీపురం(వై) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, యడవల్లి గ్రామంలో యడవల్లి నుండి కట్టకూర్ వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, మాధాపురం గ్రామంలో 5 కోట్ల 80 లక్షలతో చేపట్టిన మాదాపురం నుండి యడవల్లి వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా యడవల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,ఎన్నికల ప్రచారం ఎప్పుడు జరిగిన ఈ గ్రామం నుంచే ప్రారంభించామని, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని, గత ప్రభుత్వాలు సహకరించని నేపద్యంలో ఆశించిన అభివృద్ధి జరగలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హెూదాలో యడవల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలతో నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి ద్వారా మనందరికీ సుఖ: శాంతులు కలగాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేసామని, వీటిని వినియోగించుకుని దేవాలయాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. యడవల్లి నుంచి మాదాపూర్ వరకు 8 కోట్ల రూపాయలతో బీటి రోడ్ నిర్మాణం, పాఠశాలకు 40 లక్షలు మంజూరు చేసామని అన్నారు. 13 కోట్ల అభివృద్ధి పనులు యడవల్లి గ్రామంలోనే జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. దీపావళి తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రారంభిస్తామని గ్రామాలలో పేదల వివరాలను సేకరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# వెల్దండ మండలంలో ఉచిత చేప పిల్లల పంపిణీ

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 28**

కల్వకుర్తి వెల్దండ మండలం పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా వెల్దండ మండలం లో వివిధ గ్రామాలకు ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరిగింది. ముదిరాజ్ మహాసభ నరకం జిల్లా అధ్యక్షులు నూకాం వెంకటేష్. మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన 23,2 107 ఉచిత చాప పిల్లలను వివిధ గ్రామాలకు అందించడం జరిగింది. ఉచిత చాప పిల్లలతోటి ఆర్థిక అభివృద్ధి వంటి రంగాలలో మత్స్యకారులు సమగ్రంగా అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే మత్స్యకారులు జిల్లా డైరెక్టర్ల కు మత్స్యకారుల సమస్యలను వివరించగా జిల్లా డైరెక్టర్లు కేసరపు వెంకటయ్య.గొడుగు బాల్ చందర్. సానుకూలంగా స్పందించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధికారి రజిని. వెల్దండ అధ్యక్షులు వెంకటయ్య.చౌదర్పల్లి అధ్యక్షుడు వెంకటయ్య. కుప్పగండ్ల అధ్యక్షుడు మహేష్. సిర్సనగండ్ల అధ్యక్షులు శ్రీనివాస్. జూపల్లి అధ్యక్షులు రవి. చెరుకూరు నరసింహ. కుప్ర అధ్యక్షులు. మల్లేష్. అగ్రికల్చర్ ఏఈఓ శోభారాణి. విలేజ్ సెక్రటరీ గిరి. ముదిరాజ్ మహాసభ వెల్దండ మండల అధ్యక్షులు మల్లేష్. సెక్రటరీ దేవేందర్. భయ్యా మల్లేష్. అన్నపు వెంకటేష్. బాలకృష్ణ. బి శ్రీను. ఎం శ్రీను. పాండు. బాలరాజు. పుట్ట యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండ మండల కేంద్రంలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**బి.ఆర్.యస్ నేతల డిమాండ్**

**నెక్కొండ అక్టోబర్ 28 తెలంగాణ సమాజం**



నెక్కొండ మండల కేంద్రంలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కొరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం లో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు,అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేట కూ తరలిస్తున్నారని సమాచారం కావున ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నెక్కొండ మండల కేంద్రంలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుంది అని,వారు తెలిపారు, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తల ను అనగాదొక్కలని చూస్తున్నారని,మీరు ఎంత అనగాదొక్కలని చుసిన మా పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెట్టింపు ఉత్సహం తో పని చేస్తారని మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,వాగ్య నాయక్,లింగ్య నాయక్,తోట సాంబయ్య,బొల్లెబోయిన విరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం, రామ్ చంద్రు దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సమాజం

# 19వడివిజన్ లో సీసీరోడ్డునిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినమంత్రి తుమ్మల

రోడ్డునిర్మాణంలోనాణ్యతాప్రమాణాలుపాటించాలిరాష్ట్రవ్యవసాయ, మార్కెటింగ్.సహకారచేనేత,జౌళి శాఖామాత్యలుతుమ్మలనాగేశ్వరరావు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 28**

19వ డివిజన్ లో సిసి రోడ్డునిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినమంత్రి తుమ్మల సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దనిఅన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వళ్ళ దుర్గాప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు కాంగ్రెస్ నాయకులు పాలెపువెంకటరమణ మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్లు ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు





బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా

రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ

-కొత్తగూడెంజిల్లాకేంద్రంలోరాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

ముగింపురోజువిజేతలకుపొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ

**ఖమ్మం తెలంగాణసమాజంబ్యూరో అక్టోబర్ 28.**

ఖమ్మం వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్ల.తరించే నీవాళ్లుస్మరిస్తూ అయినోళ్లు నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో.మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లోఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.లి

# బొంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లా ఏర్పాటు....

**దోమ అక్టోబర్ 28తెలంగాణ సమాజం రిపోర్టర్**

దోమ మండలము బొంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధులతో గ్రామంలో ప్రధాన చౌరస్తా గ్రామ పంచాయితీ దగ్గర హైమస్ట్ విధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది...ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన వెంబడే వీధి దీపాల కు తన నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కి తెస్తే సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలియజేశారని కార్యకర్తలు తెలిపారు...ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్,రాము,బషీర్,సుధాకర్, మహేష్,యాదయ్య,నర్సింలు,సతయ్య, అంతయ్య,తహెర్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.





# పుస్తకాలు సత్యాన్వేషణకు మార్గం చూపుతాయి మనిషిని చైతన్యం దిశగా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతాయి.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు.





**మిర్యాలగూడ తెలంగాణ సమాజం ప్రతిదీ అక్టోబర్ 28.**

మంచి పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు అని మనిషిని సత్యాన్వేషణకు ఉన్నత విజ్ఞానం వ్యక్తిత్వ%శీ% పెంపుదలకు పుస్తకాలు ఎంతో కృషి చేస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారంమిర్యాలగూడలోనే ఎన్ ఎస్ పి క్యాంపు లోని గ్రంథాలయం వద్ద నవచేతన బుక్ సమితి వారి మొబైల్ వాహనాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అందుడితో నవచేతన బుక్ సమితి వాహనాన్ని ప్రారంభింప చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నాటి నిజాం కాలం నుండి స్వతంత్ర సంగ్రామం వరకు దేశం మొత్తం పుస్తకాలు సమాచార సాధనాలుగా పనిచేశారు.అలాగే ఈ దేశంలోనే మేధావులు గా తీర్చి దిద్దిన ఘనత కేవలం మంచి పుస్తకాలకు మాత్రమే ఉందని అన్నారు. అందుకే పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు అని మనుషులను సామాజిక చైతన్య వైపు నడిపించేందుకు పుస్తకాలు ఎంతో కృషి చేస్తాయని తెలిపారు. అలాగే తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం ఈ నవ చేతన బుక్ సమితి వారు ఎంతోమంది కవులు రచయితలను ప్రోత్సహిస్తూ వారి సాహిత్యం సామాజిక చైతన్యం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ నియోజకవర్గంలోనే ప్రతి ఒక్క యువత మహిళ విద్యార్థులు అనేకమంది ఈ నవ చేతన బుక్ సమితిని సందర్శించి మంచి పుస్తకాలను కొనుగోలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి సిపిఐ మండల కార్యదర్శిలు ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్ దళిత సంఘం నాయకులు వలపట్ల వెంకన్న జర్నలిస్ట్ సిపిఐ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ పాకాలకు పోలీసుల నోటీసులు

## విచారణకు రావాలని ఆదేశాలు

**హైదరాబాద్,అక్టోబర్28(తెలంగాణ సమాజం):**

ఫాంహౌస్‌లో పార్టీ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఎన్‌ఎస్‌ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని.. నేడు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. అడ్రస్ ప్రూఫ్, కేసుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. విచారణకు రాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులకు అందుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో ఉన్న నోటీసులను రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి అతికించారు. పోలీసుల నోటీసుల నేపథ్యంలో హైకోర్టును రాజ్ పాకాల ఆశ్రయించారు. అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు.

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించారు

**హైదరాబాద్,అక్టోబర్28(తెలంగాణ సమాజం):**

దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు.

# జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళానికే

## షర్మిలకు ఇచ్చిన 200 కోట్లపై ఇడి ఎందుకు స్పందించదు

## 11 ఏళ్లుగా ఆర్థిక నేరస్థుడు బెయిల్‌పై ఉండడమేమిటి

## మాజీమంత్రి, టిడిపి నేత యనమల సూటి ప్రశ్న

**అమరావతి,అక్టోబర్28**

**(తెలంగాణ సమాజం):**

తల్లి, చెల్లిపై కేసులేయడంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పాతాళంలో కూరుకు పోయారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని పేర్కొన్నారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారన్నారు. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు ఆయనకు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.200 కోట్లు ఇచ్చానని పేర్కొన్నా.. ఐటీ, ఈడీ ఎందుకు స్పందించట్లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. ..ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటి? ఇప్పటికే అనేక మంది వైకాపాను వీడుతున్నారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటి కలే. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని యనమల రామకృష్ణుడు అన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పద మన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని



అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు.కుటుంబ యుద్ధం – అక్రమాస్తుల కోసం సిగపట్లు – జగన్ పొలిటికల్ సూసైడ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక మంది వైసీపీని వీడుతున్నారని.. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారని అన్నారు. ఇక భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే అని.. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్‌గా పోటీబడి వైసీపీ నుంచి దూకేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్ అని ఉచిత సలహా ఇచ్చారు. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని.. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యాసదృశ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు. అన్నగా చె÷-లలెళ్లకు మోసం చేశాడు. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడని అంటూ మండిపడ్డారు. అవినాష్ రెడ్డిని కాపాడటం కోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశారన్నారు. చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదని.. ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యారన్నారు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారని.. వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయన్నారు. ఇప్పుడు ఏకంగా తల్లిని, చెల్లిని ఏడిపిస్తున్నాని.. సీఎంగా గత ఐదేళ్లలో 8 లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశారంటూ యనమల రామకృష్ణుడు ఆరోపణలు గుప్పించారు.

# దర్గాగా రోడ్డు కబ్జా

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పత్తి కుమార్, కాలనీ వాసులు

## పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించని మున్సిపల్ అధికారులు

**తెలంగాణ సమాజం, కాప్రా/ అక్టోబర్ 28:**

కాప్ర సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో కప్రా డివిజన్ సర్వేనెంబర్ 55 సీనీయర్ సిటీజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీకి సంబంధించి ఎన్ఆర్ఐ కాలనీ వాసులు రోడ్డు కబ్జా విషయం గురించి సినియార్ సిటీజెన్ కాలనీ అద్యక్షులు సందీప్ రెడ్డి మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అద్యక్షులు పత్తి కుమార్ అద్వర్యంలో40 మంది కాలనీ సభ్యులతో ప్రజావాణిలో డిప్యుటి కమీషనర్ కి పిర్యాదు చెయ్యడం జరిగింది. రోడ్డు కబ్జానీ డిమాలిషన్ చేసి కాలనీ కి రోడ్డు ఇవ్వాలని కోరడం జరిగింది. పత్తి కుమార్ సందీప్ రెడ్డి లు మాట్లాడుతు గతంలో యెన్నిసార్లూ పిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేధు ఇప్పటికి అయినా న్యాయం చేయాలని లేనిచో కాప్రా జిహెచ్ఎంసి కార్యాలయం ముందు పెద్ద యెత్తున ధర్నా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న కాలనీ సబ్యులు పార్దు కుందు,అజయ్ కిన్నెర, కార్తీక్ భోగ్ర, శేరి నరేష్, దీపక్ భార్గవ, ఎం. జ్ఞానేశ్వర్, విజయ్ పాల్ రెడ్డి, ఫణి కుమార్, ఏ. సాయిబాబ, కుమార స్వామి, సాయి శివ రామ కృష్ణ, హేమంత్ కుమార్ బి, టీ. శ్రీనివాస్, ఆర్. మహేష్, వి. కరుణ సాగర్, సాయి కిరణ్, పి. జహంగీర్, లంబ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు

**తెలంగాణ సమాజం ప్రతినిధి**

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి ముత్యాల లక్ష్మి సారంగం దంపతుల కుమారుడు చిరంజీవి ఆణిముత్యం జన్మదిన వేడుకలు పాపయ్యపేటలో వారి స్వగృహంలో నిర్వహించారు వారి పదవ తరగతి స్నేహితులు మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తన్వేష్, శ్రీకాంత్ గణేష్, సిద్దు, ప్రేమ్చరణ్ సాయి చందు,వినయ్ వరుణ్,ప్రదీప్,సోషల్ ఉపాధ్యాయులు వంశీ, తదితరులు పాల్గొన్నారు



# విశాల భారతదేశం అంతటా ఎస్ఎఫ్ఐ విజయ బావుటగా నిలిచింది

## ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 28.**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ప్యానల్ విజయకేతనం ఎగురవేసిందని దేశం మొత్తం ఎస్ఎఫ్ఐ వైపు నిలవడం గర్వకారణం అని దామరచర్ల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వీరన్న నాయక్ హర్షం వ్యక్తం చేశారు.ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రం అద్దంకి జాతీయ రహదారిపై బాణాసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకోవడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘ ఎలక్షన్లో ఎస్ఎఫ్ఐ కూటమి చారిత్రాత్మక విజయాన్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మాద ఏబీవీపీకి ఎన్ ఎస్ యు ఐ కి స్థానం లేదని మరోసారి నిరుపించిన హెచ్ సి యు యూనివర్సిటి విద్యార్థి లోకాన్ని కి దామరచర్ల మండల కమిటీ పక్షాన జేజేలు తెలిపారు.దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో ఏ యూనివర్సిటీలోఎలక్షన్లు జరిగిన విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ప్యానల్ విజయదుంబిక మోగించడం సంతోషకరమన్నారు.ఒకపక్క దేశంలో మతోన్మాద బీజేపీ పార్టీకి చెందిన ఏబీవీపీ సంఘం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుబంధ సంఘమైన ఎన్ ఎస్ యు ఐవిద్యార్థి సంఘాలు ఎన్ని కుట్రలకు తంత్రాలు చేసిన డబ్బు మద్యం ఎన్ని ప్రలోభాలు చూసిన విశ్వవిద్యాలయాలు మతోన్మాద సంఘాలకు అధికార దుర్వినియోగని పాల్పడే సంఘాలకు స్థానం లేదని నిత్యం విద్యార్థుల కోసం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. విద్యారంగా సమస్యల కోసం పోరాటం చేస్తూ తమ జీవితాలను త్యాగం చేసి లాఠీలు తూటాలను జైలు గోడలను సైతం తట్టుకొని మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు



కానీయమని బాధ్యయుతమైన దేశభక్తి గల విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఎప్పుడు అగ్రభాగాన ఉంటుందని అన్నారు.విద్యార్థి సంఘ నాయకులు ఎంతో మంది విద్యార్థులు అమరవీరుల త్యాగాలతో తడిసిన తెల్లటి గుడ్డ పై ఎర్రటి చుక్క ఎప్పటికీ విద్యార్థుల వెన్నంటు ఉండి పోరాటాలను ఉధృతం చేస్తుందని అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అందించిన స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులందరికి గట్టి బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దత్తు నరసింహ గణేష్ వంశీ అశోక్ కార్తీక్ సింహాద్రి అజయ్ రాహుల్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**తెలంగాణ సమాజం ప్రతినిధి**

నర్సంపేట పోలీస్ అమరవీరుల సంస్కరణ సందర్భంగా ఈరోజు నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ లో రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ బొరుగుని సుదర్శన్ గుండె వెంకటేశ్వర్లు దుగ్గొండి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రవి వర్మ,బండారు ప్రకాష్ , డ్రాగన్ శివాజీ, అల్లాపురం రాజు తదితరులు పాల్గొన్నారు.



# భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా శీనన్న జన్మదినం వేడుకలు

**యువజనకాంగ్రెస్.పాలేరునియోజక వర్గ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్**

**ఆధ్వర్యంలోనిర్వహించినశీనన్నజన్మది నవేడుకలుజరుపుకున్నకాంగ్రెస్.శ్రేణుల ుకార్యకర్తలు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 28**

ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్.రాష్ట్రరెవెన్యూ,గృహ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శీనన్న జన్మదినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మరియు కేక్ కటింగ్లిస్థానిక వరంగల్ క్రాస్ రోడ్ లో యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గం నాయకుడు భూక్య సురేష్ నాయక్లి ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శీనన్న ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ముదిరాజ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్. బైరు హరినాథ్ బాబు ముదిరాజ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ రిబ్బన్ కత్తిరించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.తంబూరి దయాకర్ రెడ్డిలి చేతుల మీదుగా 10 కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా శీనన్న జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణం సంతరించుకుంది అన్నారు. జిల్లా అభివృద్ధికి శీనన్న చేస్తున్న కృషిని కొనియాడారు, అనేక



విప్లవాత్మక నిర్ణయాలతో పేద,బడుగు,బలహీన వర్గాలు ఆనందోత్సవాల్లో ఉన్నాయని తెలిపారు, పొంగులేటి శీనన్న చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకొని నేడు శీనన్న జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న సేవ మరియు రక్తదాన శిబిరాలను అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు మద్ది మల్లారెడ్డి,కర్లపుడి భద్రకాళి,దారవత్ రాంమూర్తి నాయక్,మద్ది శ్రీనివాస్ రెడ్డి, గోనె భుజంగ రెడ్డి,తమ్మినేని నవిన్,సోమ వెంకట్ రెడ్డి,కే.వి.చారి,బోడా వెంకన్న, కందుకూరు వెంకట్ నారాయణ, చిన్ని కృష్ణారావు,తోట వీరభద్రం,బానోత్ పాప,మద్ది వీరారెడ్డి,మద్ది కిషోర్ రెడ్డి,నాగళ్ళ శ్రీనివాస్ రావు,కల్లెం శేషిరెడ్డి,దండ్యల వెంకటేశ్వర్లు, అంబటి సుబ్బారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు,అజ్మీర అశోక్, ఇప్తికార్ హుస్సేన్,మహేష్, కోటి రమణ,బానోత్ కిరణ్, బేతంపూడి మదు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఖమ్మం కరపత్రము విడుదల చేసిన గిరిజన సంఘం నల్లగొండ జిల్లా కమిటీ.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 28.**

ఎన్ని ప్రభుత్వాలు మారినా తండాలలో ఉన్న గిరిజన బతుకులు మారలేదని వారి హక్కుల ఉల్లంఘన ఆర్థిక అభివృద్ధి కి సరైన నిధులు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు రవి నాయక్ ఎర్రనాయక్, వినోద్ నాయక్ అన్నారు.సోమవారం

దామరచర్ల మండల కేంద్రంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5,6 తేదీ లో జరగబోయే చలో ఖమ్మం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు తెలియజేశారు. అలాగే వచ్చేనెల 5 తారీఖున గుగులోతు ధర్మనాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళన%శీ% నవంబర్ 5, 6 తేదీలలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం లో రాజకీయాలకు అతీతంగా ప్రజలు గిరిజనులు ఉద్యోగులు విద్యార్థులు విద్యార్థులు మేధావులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తరతరాలుగా వెనుకబాటుకు గురి అయిన తండాల్లో గూడాల్లో మంచినీరు కరెంటు ఇండ్లు రోడ్లు భూమి పట్టాలు ఆరోగ్య కేంద్రాలు విద్య వైద్యము గిరిజన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు బోనస్ అడవి హక్కుల పట్టాలపై వ్యవసాయ రుణం సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ పాపా నాయక్ వినోద్ నాయక్ జిరావత్ శ్రీను నాయక్ వినోద్ నాయక్ మున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# సాయి పల్లవికి నేను పెద్ద అభిమానిని

## దిగ్గజ దర్శకుడు మణిరత్నం

తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం నటి సాయి పల్లవిని ప్రశంసలతో ముంచెత్తాడు. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఈ సినిమా రానుండగా.. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా జరుపగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా దర్శకుడు మణిరత్నం వచ్చి మాట్లాడాడు. ఈ క్రమంలోనే సాయి పల్లవి గురించి మాట్లాడుతూ.. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.






# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

## బడ్జెట్ తెలిస్తే షాక్

తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



### ఖలేజా గురించి మాట్లాడితే

# గొడవపడేవాడిని

## - విజయ్ దేవరకొండ



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. దిలా వుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో విజయ్ మాట్లాడుతూ.. తనకు సితార ఎంటర్‌టైన‌మెంట్స్‌తో మంచి అనుభందం ఉందని విజయ్ తెలిపాడు. పెళ్లి చూపులు మూవీ విజయం సాధించిన తర్వాత నా ఫస్ట్ చెక్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి అందుకున్నాను. త్రివిక్రమ్ గారు నన్ను ఆఫీస్‌లో కుర్చోబెట్టి నా ఫస్ట్ చెక్ ఇప్పించారు. ఇది జరిగి 7 ఏండ్లు అవుతుంది. సితార అప్పుడు చెక్ ఇస్తే.. ఇన్ని సంవత్సరాలు పట్టింది సినిమా చేయడానికి. ఇప్పుడు మేం కలిసి వీడీ12 చేస్తున్నాం. త్రివిక్రమ్ సర్‌ని ఫస్ట్ టైం కలవడం నా లైఫ్‌లో మర్చిపోలేని క్షణం. నా పర్సనల్ ఫేవరెట్ చిత్రాలు అతడు, ఖలేజా. ఖలేజా సినిమా అయితే ఎవడైనా నచ్చలేదు అంటే నేను వాడితో గొడవ పడే వాడిని అంటూ విజయ్ చెప్పుకొచ్చాడు. అలాంటి మనిషి నాకు చెక్ ఇచ్చి నువ్వు స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. ఎవరు సినిమాలు చూస్తూ పెరిగామో ఆ వ్యక్తి మనల్ని స్టార్ట్ అవుతారు అని చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.